# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 16 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


## కుస్తీ పోటీలో గొడవ ఒకరిపై కత్తితో దాడి

నిజాంసాగర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ గ్రామంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని సోమవారం గ్రామస్తులు కుస్తీ పోటీలను నిర్వహించారు. పోటీల వద్ద కొందరు మద్యం మత్తులో గొడవ పడ్డారు.. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామంలో కుస్తీ పోటీలు జరుగుతున్న సమయంలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మద్యం తాగి కుస్తీ పోటీలు జరగకుండా అడ్డుకున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారని గ్రామానికి చెందిన భాస్కర్ గౌడ్ ప్రశ్నించడంతో వద్దకు వెళ్లి అతడిపై వడ్ల కాశీరాం అనే వ్యక్తి కమ్మ కత్తితో దాడి చేశాడు. భాస్కర్ గౌడ్ భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# పోచారం నమ్మక ద్రోహి, వెన్నుపోటుదారుడు

- తెలంగాణ పాలిట కేసీఆర్ దేవుడు
- బాన్సువాడ పాలిట పోచారం బకాసురుడు
- ప్రజల పాలిట నరకా సురుడు
- పోచారం లక్ష్మీ పుత్రుడు కాదు, శని పుత్రుడు
- పార్టీలు మార్చే ఊసరవెల్లి
- క్రషర్లు,ఇసుక దందా కోసం పార్టీ మారిండు
- జెండాలెన్ని మార్చినా అవినీతే పోచారం అసలు ఎజెండా
- త్వరలో బాన్స్ వాడ ఉప ఎన్నికలు
- పోచారానికి ఘోరపరాజయం తప్పదు
- కేసీఆర్ తెలంగాణ ఆస్తి
- తెలంగాణ హక్కుల పరిరక్షణ కేసీఆర్ ఉక్కు సంకల్పం
- కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణ యుగం కాంగ్రెస్ రాకతో మళ్లీ రాతి యుగం
- మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే తెలంగాణ కు వెలుగు
- ఓరుగల్లు రజతోత్సహ సభ కాంగ్రెస్ దుష్ట పాలనపై యుద్ధభేరి
- పల్లెలన్నీ వరంగల్ బాటపట్టాలి
- బీఆర్ఎస్ రజతోత్సహ సభ సన్నాహక సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్15:** మాజీమంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి నమ్మక ద్రోహి, వెన్నుపోటు దారుడు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. బాన్సువాడలోని భారత్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సహ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పాలిట కేసీఆర్ దేవుడు. బాన్సువాడ పాలిట పోచారం బకాసురుడు. ప్రజల పాలిట నరకా సురుడు అని నిప్పులు చెరిగారు. పోచారం శ్రీనివాసరెడ్డిని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మీ పుత్రుడు అని ప్రేమగా పిలిచే వారన్నారు. అయితే ఆయన లక్ష్మీ పుత్రుడు కాదని, శని పుత్రుడు అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ పోచారం శ్రీనివాసరెడ్డిని ఎంతో గౌరవించారని, తెలంగాణ తొలి మంత్రివర్గంలో ఆయనకు సముచిత స్థానం కల్పించారని, రెండో సారి అధికారం చేపట్టిన తరువాత అసెంబ్లీ స్పీకర్ గా అవకాశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బాన్సువాడ నియోజకవర్గం కోసం పోచారం శ్రీనివాసరెడ్డి ఏది అడిగినా కాదనకుండా ఇచ్చారన్నారు. ఇక్కడ కట్టించిన పదివేల ఇండ్లు కేసీఆర్ దయ అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ను అడిగి ప్రతిరోజు ఏదో ఒక జీవో తీసుకున్న పోచారం పార్టీ ఆపదలో ఉన్న సమయంలో కాంగ్రెస్ లో చేరి తీరని ద్రోహం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచారం బాన్సువాడ

..మిగతా 2లో




2

జిల్లాలో భూ భారతిపై విస్తృత ప్రచారం చేసి

## ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

## అంగన్వాడి సెంటర్‌లో పోషణ మాసం

రామారెడ్డి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా కేంద్రాలలో సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహారం పిల్లలకు బలాన్ని చేకూరుస్తుందని, ప్రతిరోజు పిల్లలకు పాలు గుడ్లు తినిపించడం వల్ల పౌష్టికాహార లోపం లేకుండా ఎదుగుదల బాగుంటుందని, పిల్లలలో పరిపక్వత బాగుండాలని, శుభ్రత పై అవగాహన కల్పిస్తూ, పిల్లల యొక్క గ్రోత్ మానిటరింగ్ చెక్ చేశారు. (హైట్ వెయిట్) గర్భిణీ స్త్రీలు పాలు గుడ్లను సరైన సమయంలో తీసుకుంటూ, వైద్య సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ బాలింతలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రసాధన, గర్భిణీ బాలింతలకు ఎండాకాలంలో ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను, తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో టీచర్ లు కమల, శోభా, సుజాత, సుధారాణి, సూపర్వైజర్ జ్యోతి, ఆయా సెంటర్ల హెల్పర్లు, చిన్నపిల్లలు, చిన్నపిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.





## నిత్య కాళ్యాణం పచ్చ తోరణం ఇది కథ కాదు నిజం

ప్రజా జ్యోతి భీమ్గల్ ప్రతినిధి ఏప్రిల్ 15 నిజాంబాద్ జిల్లా భీంగల్ మండల్ చెంగల్ గ్రామానికి చెందిన వెంకటేష్ 2017లో ప్రతిభా తో పెళ్లి చేసుకోవడం జరిగింది జరిగినా రెండు నెలల నుంచి అధిక కట్నం కోసం వేధింపులు మొదలుపెట్టాడు వెంకటేష్ మానసికంగా శరీరకంగా హింసలు పెడుతూ భార్య ఉండగానే వేరే మహిళలతో అక్రమ సంబంధాన్ని పెట్టుకొని తనను చిత్ర హింస పెట్టేవాడని తనకు న్యాయం కోసం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ కేస్ అవడంతో భర్త వెంకటేష్ గల్ఫ్ వెల్లిపోవడం తనకి ఏం చేయాలో అర్థం కాక రెండు సంవత్సరాలు మౌనంగానే ఉండిపోయింది తనకు న్యాయం చేయాలంటూ మహిళా సంఘాలను ఆశ్రమించింది ఈరోజు మహిళా సంఘాల ఆధ్వర్యంలో బాధితురాలు భర్త ఇంటి ముందు తనకు న్యాయం చేయాలంటూ మీడియాతో మాట్లాడుతూ తను చిత్రహింసలకు గురి చేస్తూ అదేవిధంగా చాలామంది తో అక్రమ సంబంధాలు పెట్టుకుని బాధితురాలకు విడాకులు ఇవ్వకుండా గల్ఫ్ వెళ్లిపోవడం జరిగింది తన భర్తను గల్ఫ్ నుండి పిలిపించాలి బాధితురాలు మొరపెట్టుకుంది తగిన న్యాయం చేయాలని అప్పటికే భీంగల్ పోలీసు రావడంతో బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో భర్త ఇంటిముందు ఆందోళన బాధితురాలు తగిన న్యాయం చేయాలని మీడియాతో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సుగుణ తదితరులు మహిళలు పాల్గొన్నారు

## నేలరాలిన ఉద్యమ కెరటం

**ఆర్మూర్ కెసిఆర్ కుంట గంగ మోహన్ రెడ్డి, ఇక లేరు.**



ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్ 15 ఆర్మూర్, తెలంగాణ రాష్ట్రం ఉద్యమ ప్రక్రియలో ఆయన ఒక కీలకమైన వ్యక్తి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో ఆయన ఒక దిక్సూచి. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో కలిసి ఉద్యమంలో పనిచేసిన వ్యక్తి నిజామాబాద్ జిల్లా అంతట ఆ వ్యక్తి తెలియని వారంటూ లేరు. తెలంగాణ రాష్ట్రం కోసం అంబాసిడర్ కారుకు పూర్తిగా గులాబీ రంగు వేసి తెలంగాణ ఉద్యమంలో గ్రామ గ్రామానికి ఆ కారు లో ప్రచారం చేశారు. ఆర్మూర్ ప్రాంత ప్రజలకు ఆయన ఒక సుపరిచితుడు ఆయనంటే అందరికీ అభిమానం ఆయన డ్రెస్ కోడ్ చూస్తే ఒక ప్రజా ప్రతినిధి మినిస్టర్ లెవల్లో ఆయన డ్రెస్ కోడ్ ఉండేది, ప్రతి ఒక్కరితో మర్యాదతో కలిసిమెలిసి ఉండేవారు.చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన ఇక లేరు అనే సంఘటనను ఆర్మూర్ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఆయన రాష్ట్రం కోసం చేసిన త్యాగం మర్చిపోలేనిది అకాల మరణంతో ఆర్మూర్ ప్రాంతమంతా షోకాప్త హృదయాలతో నిండిపోయింది ఎలాంటి ఆర్థిక వనరులను కూడబెట్టుకోకుండానే ఆయన జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయింది, కాలం ఎవరిని ఎప్పుడు కాటేస్తుందో తెలియని జీవితం దహన సంస్కరణ కార్యక్రమంలో గోవింద్ పెట్ ఆనంద్ రెడ్డి, కోటపాటి నరసింహనాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు మిట్టపల్లి గంగారెడ్డి, అంకాపూర్ నడికుడ భూమారెడ్డి,అల్లూరు గంగారెడ్డి, వన్నెల దేవి సంతోష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పోచారం నమ్మక ద్రోహి, వెన్నుపోటుదారుడు

**మొదటి పేజీ తరువాయి...**

సౌభాగ్యం కాదని ఇక్కడి ప్రజల దౌర్భాగ్యమని, తడిగుడ్డతో గొంతు కోసే రాక్షసుడని, నమ్మినోళ్ళను నట్టేట్లో ముంచే నమ్మక ద్రోహి,అన్నం పెట్టిన చేతికే సున్నం పెట్టే వంచకుడు అని ఆయన ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్కబెట్టే పోచారం లాంటి విశ్వాస ఘాతకులను ప్రజలు క్షమించరన్నారు. క్రషర్లు, ఇసుక దందాలకు కక్కుర్తి పడి పార్టీ మారిన పోచారం తల్లి పాలు తాగి తల్లి రొమ్ముపైనే తన్నిన నీచుడని, పోచారం తరచూ పార్టీలు మార్చే ఊసరవెల్లి అని, ఆయన పులి కాదని, తిన మరిగిన గండుపిల్లి అని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. పసుపు జెండా ఇంట్లో పెట్టి గులాబీ జెండా పట్టిండు. ఇప్పుడు గులాబీ జెండా వదిలి మూడు రంగుల జెండా పట్టిండు. జెండాలెన్ని మార్చినా అవినీతే పోచారం అసలు ఎజెండా అని ఆయన ఆరోపించారు.

### త్వరలోనే బాన్సువాడ ఉప ఎన్నిక

త్వరలోనే బాన్సువాడ కు ఉప ఎన్నిక రావడం ఖాయమ న్నారు. పోచారం ఘోరంగా ఓడడం, డిపాజిట్లు కూడా గల్లంతు కావడం, ఊసరవెల్లి రాజకీయాలలో ఆరితేరిన పోచారాన్ని బాన్సువాడ ప్రజలు పంచె ఊడిపోయేలా ఉరికించి కొట్టడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

### కేసీఆర్ తెలంగాణ ఆస్తి

తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే తెలంగాణ ఆస్తి అని, ఆయన సకల కులాలు, సకల మతాల బంధువు అని జీవన్ రెడ్డి అభివర్ణించారు. కేసీఆర్ ది తెలంగాణ హక్కుల కోసం పోరాడే ఉక్కు సంకల్పమన్నారు. కేసీఆర్ తెలంగాణ రక్షణకు దేవుడిచ్చిన వరం అని, తెలంగాణ ద్రోహుల ను ఎండగట్టే ధిక్కార స్వరమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ మాట గులాబీ సైన్యం కదం తొక్కే బాట కావాలన్నారు

### పల్లెలన్నీ ఓరుగల్లు బాటపట్టాలి

వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చాలా ముఖ్యమైన దన్నారు. బీఆర్ఎస్ రజతోత్సహం చారిత్రిక ఘట్టమన్నారు చీకట్లు ఆవరించిన ప్రతీసారి ఆ చీకట్లను చీల్చుకుంటూ వెలుగులోకి వచ్చిన ధీర చరిత్ర బీఆర్ఎస్ ది. వరంగల్ బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ తెలంగాణ ద్రోహులపై పూరించనున్న యుద్ధ భేరి. ఆపద సమయంలో గులాబీ సైన్యం మరింత కఠోరంగా పని చేసే కేసీఆర్ కి కొండంత అండగా నిలవాలి. 27వ తేదీన పల్లెలన్నీ ఓరుగల్లు బాటపట్టాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

### కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణ యుగం .. కాంగ్రెస్ రాకతో మళ్లీ రాతి యుగం

కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణ యుగమని, కాంగ్రెస్ పదాహారు నెలల పాలన రాతియుగాన్ని గుర్తుకు తెస్తున్నదని ఆయన అన్నారు. కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. కేసీఆర్ చావు నోట్లో తల పెట్టి సాధించిన తెలంగాణ నేడు గుంటనక్కల పాలైందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గుంట నక్కల పాలన వల్ల తెలంగాణ పరువు పోతున్న దన్నారు. బీఆర్ఎస్ ను ప్రజలు కావాలని ఓడించలేదని, కాంగ్రెస్ కుట్ర చేసి అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో హామీ ఇవ్వకపోయినా ఎన్నో పథకాలు అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, మెరుగైన వైద్యం, సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు, పెన్షన్లు మళ్లీ రావాలంటే కేసీఆర్ మళ్లీ రావాల్సిందేనని అన్నివర్గాల ప్రజలు తీర్మానించుకున్నారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### జిల్లాలో భూ భారతి పై విస్తృత ప్రచారం చేసి

# ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15. మంగళవారం సాయంత్రం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, రేషన్ కార్డుల వెరిఫికేషన్, భూగర్భ జలాల పెంపు అంశాలపై ఎంపీడీఓ, తహసీల్దార్లు, ఎంపీఓ లు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి పై ఈ నెల 17 నుండి 30 వరకు అవగాహన సదస్సులు జిల్లాలోని లింగం పేట్ మండలం మినహా మిగతా మండలాల్లో నిర్వహించాలని అన్నారు. ప్రతీ మండలంలోని రైతువేదిక, ఇతర ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, కనీసం సదస్సులకు 200 మంది తక్కున కాకుండా ప్రజలను, రైతులను తరలించాలని, ముఖ్యంగా ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ప్రతీ మండలానికి ఈ ఏర్పాట్లకు 10 వేల రూపాయలు నిధులు కేటాయించడం జరుగుతుందని, టెంట్లు, మైక్, త్రాగునీరు, ఫ్లెక్సీ, కరపత్రాలు, ఇతర ఏర్పాట్లకు వినియోగించాలని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వ ఆదేశాల మేరకు లింగం పేట్ మండలంలో నిర్ణీత సమస్యలకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. రోజుకు రెండు మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ధరణీ వలన కలిగిన ఇబ్బందుల తో కోర్టుకు వెళ్ళడం జరిగిందని, ఈ భూ భారతి వలన నిర్ణీత గడువులోగా ఉన్నతాధి కారులకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూ భారతి చట్టం పై తహశీల్దార్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ధరణీ పోర్టల్ లో ఉన్న దరఖాస్తులను డిస్పోసల్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం కింద రేపటి లోగా జాబితాలను ఇందిరమ్మ కమిటీలకు ఇవ్వడం జరుగుతుందని, 18 నుండి 21 లోగా లబ్ధిదారుల జాబితాలను తిరిగి ఇందిరమ్మ కమిటీలు ఇవ్వడం జరుగుతుందని, 22 నుండి 30 వరకు గెజిటెడ్ అధికారులు అనగా ఎంపీడీఓ, ఎంపీఓ, మండల వ్యవసాయ అధికారులు వెరిఫై చేయాలని తెలిపారు. మే 2 న ఆయా జాబితాలను గ్రామసభలో పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక ఇల్లు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఈ వేసవి కాలంలో మంచినీటి సరఫరా కోసం ప్రభుత్వం ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అట్టి నిధులు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మోటార్ మరమ్మత్తు, పైప్ లైన్ మరమ్మత్తు, ఫ్లేషింగ్, నీటి సరఫరా, తదితర పనులకు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మండలాల్లో ఉన్న ఎంపిడిపి నిధులను కూడా నీటి సరఫరాలకు వినియోగించు కోవాలని తెలిపారు.జిల్లాలో భూ గర్భ జలాలు అంతరించిపోతున్న దృష్ట్యా ఉపాధి హామీ పనుల క్రింద సోక్ పిట్, ఫామ్ పాండ్స్, కాంటూరు కందకాలు వంటివి నిర్మించాలని, ప్రతీ మండలంలో ఇలాంటివి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పర్యవేక్షణకు నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, బాన్సువాడ నియోజక వర్గానికి సబ్ కలెక్టర్ కిరణ్మయి,జుక్కల్ నియోజక వర్గానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, కామారెడ్డి నియోజక వర్గానికి ఆర్డీఓ వీణ, ఎల్లారెడ్డి నియోజక వర్గానికి ఆర్డీఓ ప్రభాకర్ లను నియమించడం జరిగిందని, ప్రతీ రోజు సాయంత్రం సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సమస్యల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా అధికారులు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఓ లు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డి చొరవతో బాధితులకు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్ 15 ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ రథసారథి పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు నందిపేట్ మండలం లోని షాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బొంతల చిన్నయ్య కి 87000 ఎనభై ఏడు వెయ్యిల రూపాయలు,నీరది బోజమ్మ కి 60000 వెయ్యిల రూపాయలు నందిపేట్ మండల కేంద్రానికి చెందిన దేవగౌడ్ కి 24000 వెయ్యిల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు మంద మహిపాల్ నాయకులు కదిర్,కిష్టాగౌడ్,కాంతం చిన్నయ్య,పీరాజీ నాగరాజు,మన్నె సాగర్,తమ్మల్లా దేవేందర్,తిమ్ముల శివ ,సంతోష్,భోజన్న తదితరులు పాల్గొన్నారు.



# పురోగతి లేని ఇందిరమ్మ నమూనా నిర్మాణ పనులు

**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేద మధ్యతరగతి ప్రజల సొంతిటి కల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకంను ప్రారంభించింది. అందులో భాగంగా లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయనున్నది.మంజూరు చేసే రూ. 5 లక్షలతో ఈ విధంగా నిర్మించుకోవాలనే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ నమూనా ఇల్లును నిర్మించాలని శ్రీకారం చుట్టింది. ఇంతవరకు బాగానే ఉన్న నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మూడు నెలల క్రితం ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి హౌసింగ్ డిఈ సుభాష్,తహశీల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో ప్రభాకర్ చారి తో కలిసి



భూమి పూజ చేశారు.భూమి పూజ చేసి మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కేవలం పిల్లర్ల గుంతలను తవ్వి వదిలేసారు.ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణ పనులను 40రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన మూడు నెలలైన ఇక్కడ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనేలా ఉన్నాయని మండల ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇకనైనా ఎంపీడీవో,హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనులు కొనసాగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

### హౌసింగ్ డిఈ సుభాష్

ఇందిరమ్మ నమూనా ఇల్లును నిర్మించడం కోసం కాంట్రాక్టర్లు ముందుకు రావడంలో జాప్యం జరుగుతుందని,జిల్లా అంతట నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేవలం ఇక్కడ జరగడం లేదని అతి త్వరలోనే కాంట్రాక్టర్లకు పనులను అప్పగించి నిర్మాణం చేపడతామని తెలిపారు.



## బెగంపూర్‌లో ఘనంగా బారాడి పోచమ్మ బోనాల పండుగ

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 15** పెద్ద కొడపగల్ మండలంలోని బెగంపూర్ గ్రామములో బరాడి పోచమకు బోనాలు ఘనంగా నిర్వహించారు.అమ్మ ఆశీర్వాదం తోనే అంత సుఖసంతోషాలతో ఉంటున్నామని బేగంపూర్ గ్రామస్తులు తెలిపారు.మహిళాలు పెద్ద ఎత్తున్న బోనాలు ఎత్తుకొని ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, హిందూ సంఘాల సభ్యులు పాలొగొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 15** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున చిన్న తక్కడ్ పల్లిలో ఐకేపీ అధ్యర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని కోరారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఏపీఎం ధూప్ సింగ్, కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్, బన్సీ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ నాగన్న పటేల్, శంషుద్దీన్,మహిళా సంఘము సభ్యులు పాలొగొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే షిండే

**అధైర్యపడొద్దు అండగా ఉంటాం**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 15** పెద్ద కొడప్గల్ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల హనుమంత్ రెడ్డి మాతృమూర్తి చనిపోయిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం రోజున హనుమంత్ రెడ్డి ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే పరామర్శించారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎడ్ల రామ్ రెడ్డి, పాల్గొన్నారు.



## కాలబైరవ స్వామికి సింధూర పూజలు

**రామారెడ్డి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో రామారెడ్డి ఇసనపల్లి ఉభయ గ్రామాల్లో కొలువైన దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి సింధూర పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కాలభైరవ స్వామి టెంపుల్ చైర్మన్ గంజి సతీష్ గుప్తా,ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఆలయ ఈవో బుర్ల ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సిబ్బంది.నాగరాజు,భారత్ ,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ మృతుడికి ఎక్త్రేషియా అందించండి

**జిడబ్ల్యూఎస్ మండల అధ్యక్షుడు**

**రామారెడ్డి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల్ ప్రెసిడెంట్ బండ సురేందర్ రెడ్డి దుబాయ్ లో వలస కార్మికుడి మృతి రెడ్డిపేట్ గ్రామానికి చెందిన బట్టు సురేష్ అనే వ్యక్తి దుబాయిలో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో 12వ తారీకు మరణించడం జరిగింది. దుబాయ్ లో ఉన్న బట్టు శంకర్ నవీన్ ఇండియన్ ఎంబసీ దారా మాట్లాడి తన మృతదేహాన్ని రేపు రాత్రి పంపించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గల్ఫ్ లో చనిపోయిన వ్యక్తికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో గల్ఫ్ బాట పట్టాడు తెలంగాణ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన గల్ఫ్ ఎక్రేషియా ఏదైతే ఉందో జిల్లా కలెక్టర్ బాధిత కుటుంబానికి ఎక్సర్సిగా ఇప్పించగలరు అని కోరడం జరిగింది.





## సమగ్ర కుటుంబ సర్వేచేపట్టిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి డిటిఎఫ్

**ప్రజా జ్యోతి ఆర్మూరు ప్రతినిధి ఏప్రిల్ 15** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఉపాధ్యాయులు విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం చేపట్టి సుమారు 6 నెలలు కావస్తున్న నేటికి సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించబడలేదు. ఒక్కో ఉపాధ్యాయునికి 10 వేల రూపాయలు రెమ్యూనరేషన్ ప్రభుత్వం ప్రకటించి ఉంది. ఈపాటికే రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో రెమ్యూనరేషన్ చెల్లించడం జరిగింది. కానీ నిజామాబాద్ లో నేటికీ చెల్లించబడలేదు. కావున తక్షణమే జిల్లా పాలనాధికారి స్పందించి సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లింపుకు చర్యలు తీసుకోవాల్సిందిగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన జిల్లా పాలనాధికారి కి నేటి రోజు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# వివక్షత లేని విద్యా విధానంకై పోరాడాలి

## సరిత పిట్ల.. అసిస్టెంట్ ప్రొఫెసర్(సి) తెలంగాణ యూనివర్సిటీ



**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్ 15** ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార ఇండియన్ ఐన్స్టీన్ , ఇండియన్ చేగువేరా గా పేరు గాంచిన అమరవీరుడు జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా బహిరంగ సభ ను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం లి(పి.డి.ఎస్. యు) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సరిత పిట్ల గారు మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ లలో, కాలేజీలో , మహిళా విద్యార్థుల పట్ల, పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల వివక్షతను, దాడులను, హాస్టల్లో, కాలేజీల్లో, నగరంలో ప్రజల మధ్య వివక్షతను కల్లారా చూసిన వ్యక్తి వాటికి వ్యతిరేకంగా పోరాడి వివక్షత లేని విద్య అందినప్పుడే సమాజం ఆరోగ్యకరమైనటువంటి సమాజం రూపుదిద్దుకుంటుందని పోరాడిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. ఒక్క కాలేజీలోనే కాకుండా హైదరాబాద్ నగరంలోనీ చాలా బస్తీల్లో ఉన్న ప్రజల ఇండ్లను గుండాలు కబ్జా చేయాలని చూస్తే తరిమికొట్టిన చరిత్ర జార్జి రెడ్డి ది అన్నారు. జాతీయం అంతర్జాతీయ రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశోధన చేస్తూ చేగువేరా , భగత్ సింగ్ స్ఫూర్తి తో అటు చదువులో న్యూక్లియర్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (%దీూ=జ%) లో ఉద్యోగం వచ్చిన వదులుకొని ఈ సమాజ మార్పు కోసం, విద్య విధానం




మారాలని, శాస్త్ర విద్య కావాలని పోరాడని అన్నారు. విద్యలో కుల వివక్షత, మత వివక్షత , ఆర్థిక అసమానతలు పోవాలని , విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావాలని పోరాడిన వ్యక్తి జార్జ్ అని కొనియాడారు. సాంకేతిక రంగం నేడు వేగంగా అభివృద్ధి చెందుతూ ఉంటే నేటి పాలకులు మూఢనమ్మకాలు, జ్యోతిష్య శాస్త్రాలను పాఠ్యపుస్తకాలు చేర్చడానికి తహతహలాడుతున్నారని విమర్శించారు. విద్య వ్యవస్థను ఇంకా వందేళ్లు వెనుకకు నెట్టడానికి పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేయడానికి ఇలాంటి విధానాలను విద్యలో జోపించడానికి కుట్రలు చేస్తున్నారని దిన్ని విద్యార్థులు అర్థం చేసుకొని విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. సినిమా నటి, నటులకు, ఐపీఎల్ లో ఆడే క్రీడాకారులకు కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది అలాంటి వారిని కాదు మనం తీసుకునేది , ఒక భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, జార్జిరెడ్డి, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే లాంటి ఎంతో మంది మేధావులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మాజీ పి డి ఎస్ యూ నాయకులు జి.రమేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం అనేక పోరాటాల నిర్వహించి మెడికల్ కళాశాల, తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటు మరియు అనేక సంక్షేమ హాస్టల్స్ సాధించుకోవడం జరిగిందని అన్నారు, మాజీ పి వై ఎల్ నాయకులు సాయిబాబా విద్యార్థులు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి , సమాజంలో ప్రతి విద్యార్థి ప్రశ్నించే విధంగా తయారవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,జిల్లా నాయకులు నిఖిల్, హుస్సేన్,రాహుల్, మరియు నగర నాయకులు సాయికిరణ్, ప్రజాసంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**రుద్రూర్ ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో వచ్చే సంవత్సరానికి గాను 6,వ తరగతిలో 40 ఖాళీలకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి బి. శ్యామల మంగళవారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను కావలసిన ధ్రువపత్రాలలో పూర్వం చదివిన పాఠశాల బోనఫైడ్ తో పాటు ఇతర విద్యా సంబంధ ధ్రువ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, నాలుగు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, జనన ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రముతో పాటు ఆరోగ్య ధ్రువీకరణ పత్రం సమర్పించాలని ఆమె కోరారు.



## ఆదివాసీ నాయక్ పోడు గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజా జ్యోతి ఆర్మూర్, ప్రతినిధి ఏప్రిల్15** ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామంలో మంగళవారం ఆదివాసి నాయక పోడు సేవా సంఘం అధ్యక్షుడిగా మీనుగు రంజిత్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామంలో భీమన్న గుడిని అందరి సహకారంతో నిర్మిస్తానని, ఆదివాసులకి వచ్చే అన్ని ప్రభుత్వ పథకాలను అమలయ్యే విధంగా చూస్తానని నాన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన కుల పెద్దలకు అందరికీ ఆయన కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆదివాసి నాయకపోడు ఉద్యోగుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కోసేడుగు రవి.నాయకపోడు మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి గౌతమ్, చేపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు మేడిపల్లి శ్రీకాంత్, మీనుగు రవిశంకర్, నాయకులు మీనుగు నాగరాజ్ మేడిపల్లి సాగర్, మాజీ ఆదివాసి నాయకపోడు అధ్యక్షులు మేడిపల్లి గిరీష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.